AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH, TRUST, TREND
www.aksharatoday.in

చైర్మన్ పీఠం కోసం పోటాపోటీ

2

నోటీసులపై బీఆర్ఎస్ ఆగ్రహం

2

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 37వ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు టెంట్ హౌస్ శ్రీనివాస్, కేజీ లావణ్య తదితరులు పార్టీలో చేరారు. సీనియర్ నాయకులు భక్తవత్సలం ఢిల్లీ, దిగంబర్ పవర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. నాయకులు సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, కన్నయ్య, భగవాన్ గౌడ్, మారుతి, గంగమణి, హేమలత, నాగరాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ కార్పొరేషన్‌లో బీజేపీ అభ్యర్థులకు బీఫామ్‌ల అందజేత

అక్షరటుడే, ఇందూరు: నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో బీజేపీ అభ్యర్థులకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బీ ఫామ్‌లు అందజేశారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో పాతకొత్త కలయికతో అభ్యర్థులకు ఎంపిక చేశామని తెలిపారు. నగరంలో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. ఇప్పటికే 40 అభ్యర్థులను ప్రకటించామన్నారు. ఎటువంటి పక్షపాతం లేకుండా ఎంపిక ప్రక్రియ నిర్వహించామని వారన్నారు. ఈసారి ప్రణాళికతో ముందుకెళ్లామని.. కార్పొరేషన్‌పై బీజేపీ జెండా ఎగరేద్దామని దినేష్ కులాచారి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఇప్పటికే అభ్యర్థులకు సమాచారం అందించామని.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని వారు సూచించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుక్కకాటు ఇంజక్షన్.. అస్వస్థతతో చిన్నారి మృతి

అక్షరటుడే, కామారెడ్డి : కుక్కకాటు ఘటనలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. గత నెల 25న కుక్కకాటుకు గురైన రెండున్నరేళ్ల చిన్నారి మూడో డోస్ ఇంజక్షన్ తీసుకోగానే అపస్మారక స్థితిలోకి వెళ్లి మృత్యువాత పడింది. ఈ ఘటన కామారెడ్డి జీజీహెచ్‌లో ఆదివారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కామారెడ్డి మండలం కొటాల్ పల్లి గ్రామానికి చెందిన అర్చన రమేష్ దంపతులు కామారెడ్డి పట్టణంలోని అయ్యప్ప నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఒక బాబు, పాప ఉన్నారు. గత నెల 25న ఇంటిముందు ఆడుకుంటుండగా రెండున్నరేళ్ల చిన్నారి క్రితిక్ సారను కుక్క కరిచింది. వెంటనే జీజీహెచ్‌కు తీసుకురాగా కుక్కకాటు నివారణ ఇంజక్షన్ చేశారు. ఆదివారం మూడో డోస్ తీసుకోవడానికి చిన్నారిని తీసుకుని తల్లిదండ్రులు జీజీహెచ్‌కు వచ్చారు. అయితే మూడో డోస్ తీసుకోగానే చిన్నారి అపస్మారక స్థితికి చేరుకోవడంతో వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పల్స్ పడిపోయిందని, చలనం లేదని చెప్పడంతో తిరిగి జీజీహెచ్‌కు తీసుకువచ్చారు. చిన్నారి మృతి చెందడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, బంధువులు పెద్దఎత్తున ఆస్పత్రికి చేరుకుని ఆస్పత్రి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. అద్దాలను పగులగొట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. బాధితులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా వినిపించుకోకుండా రెండున్నర గంటలుగా ఆందోళన చేశారు.

భారీ బందోబస్తు మధ్య చిన్నారి పోస్టుమార్టం పూర్తి

బాధిత కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళనతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకోగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు, కామారెడ్డి పట్టణ, రూరల్, సదాశివనగర్, భిక్కనూరు సీఐలు, డివిజన్‌లోని ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు మధ్య చిన్నారికి ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనతో ఆస్పత్రి వాతావరణం మొత్తం విషాదఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం అనంతరం చిన్నారి మృతదేహాన్ని ఇంటికి తరలించారు.

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సందడి నెలకొంది. ప్రధాన పార్టీల నుంచి చాలా మంది ఆశావహులు నామినేషన్లు వేశారు. ఆయా పార్టీలు ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం తీవ్ర పోటీ ఉంది. ఎవరికి టికెట్ వస్తుందో మరి కొద్దిగంటల్లో తేలనుంది. అయితే టికెట్ రాని వారు రెబల్‌గా పోటీ చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో కాంగ్రెస్‌లో కలవరం మొదలైంది. ఎలాగైనా జిల్లాలోని అన్ని మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలని యత్నిస్తున్న హస్తం నేతలకు రెబల్స్ భయం పట్టుకుంది. రెబల్స్ ఎక్కువ మంది బరిలో ఉంటే ఓట్లు చిలీపోతాయని ఆందోళన చెందుతున్నారు. దీంతో టికెట్ రాని వారిని బుజ్జగించేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు.

- అక్షరటుడే, కామారెడ్డి

రెబల్స్ బెడద!

- అధికార పార్టీలో తీవ్ర పోటీ
- పోటాపోటీగా నామినేషన్స్ వేసిన ఆశావహులు
- ప్రధాన వార్డుల్లో రెండంకెల నామినేషన్లు

జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడలో అధికార పార్టీలో టికెట్ కోసం తీవ్ర పోటీ ఉంది. కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డులు, బాన్సువాడలో 19, ఎల్లారెడ్డిలో 12, బిచ్కుందలో 12 వార్డులున్నాయి. మొత్తం 92 వార్డులలో అధికార పార్టీ అభ్యర్థులు 285 నామినేషన్లు దాఖలు చేయడం గమనార్హం. కామారెడ్డిలో 129 మంది కాంగ్రెస్ నాయకులు నామినేషన్లు దాఖలు వేశారు. బీ ఫామ్ ఇవ్వడానికి ఒక్కరోజు మాత్రమే సమయం ఉండటంతో ఉత్కంఠ నెలకొంది. ఎవరికి టికెట్ వస్తుందో తెలియకపోవడంతో ఆశావహులు అందరు ఎన్నికకు సిద్ధం అవుతున్నారు. బీ ఫామ్ అందిన తర్వాత మిగిలిన వారి పోటీపై స్పష్టత రానుంది.

బాన్సువాడలో సైతం..

బాన్సువాడ మున్సిపాలిటీలో 19 వార్డులుండగా 98 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఒక్కో వార్డులో సగటున ఐదుగురు చొప్పున అభ్యర్థులు కాంగ్రెస్ నుంచి బరిలో ఉండటం గమనార్హం. దీంతో టికెట్ రానివారిని ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు బుజ్జగించేందుకు సిద్ధం అవుతున్నారు. భవిష్యత్‌లో ఇతర పదవుల్లో నియమిస్తామని హామీలు ఇవ్వడానికి సిద్ధం అవుతున్నారు. అందుకే చివరి రోజు బి ఫారాలను అందించి ఆలోపు రెబల్ అభ్యర్థులను బరిలో నుంచి తప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఎంత మంది నామనేషన్లు ఉపసంహరించుకుంటారో చూడాలి.

ఎంత మంది తప్పుకుంటారో?

కామారెడ్డి, బాన్సువాడ మున్సిపాలిటీలతో పాటు ఎల్లారెడ్డి, బిచ్కుందలో సైతం వార్డులకు మించి నామినేషన్లు దాఖలయ్యాయి. దాంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఈ పరిణామం తలనొప్పిగా మారింది. ఈ నెల 3 న ఉపసంహరణకు చివరి రోజు కావడంతో ఎంత మంది పోటీ నుంచి తప్పుకుంటారు అనేది సస్పెన్స్‌గా మారింది. కామారెడ్డి, బాన్సువాడలో రెండు వర్గాలు ఉన్నట్టుగా ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఒక వర్గానికి బీ ఫామ్ ఇస్తే మరో వర్గం రెబల్‌గా పోటీలో ఉండే అవకాశాలు ఉన్నాయి. దాంతో చివరి రోజు బరిలో నిలిచేది ఎవరు.. తప్పుకునేది ఎవరు అనేది తేలనుంది.

భీమ్‌గల్ మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే: డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి

అక్షరటుడే, భీమ్‌గల్: భీమ్‌గల్ మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలో ఆయన సమక్షంలో భీమ్‌గల్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన బీజేపీ నాయకుడు, మాజీ వీడీసీ క్యాషియర్ కాపు కుమ్మరి హరీష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని డీసీసీ అధ్యక్షుడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మార్గదర్శకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. భీమ్‌గల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ సురేందర్, బైండ్ల మహేష్, మందుల కిరణ్, గంగాధర్, హరీష్, ప్రితం, ప్రణయ్, రాములు, అశోక్, సురేష్ పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను విచారిస్తే తప్పేంటి..?

అక్షరటుడే, కమ్మర్‌పల్లి : ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌ను విచారిస్తే తప్పేమిటని పీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయనప్పుడు సిట్ విచారణ అంటే భయమెందుకని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను బీఆర్ఎస్ నాయకులు దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాపాలన కోసం సీఎం రేవంత్‌రెడ్డి పాటుపడుతుంటే బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సుమారు 400 మంది వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారని చెప్పారు. అలాంటి సమయంలో సిట్ విచారణకు ఆదేశించిందన్నారు. ట్యాపింగ్‌కు సంబంధం లేదని చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు విచారణ చేస్తే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడి మృతి.. నివాళులర్పించిన ఎమ్మెల్యే



అక్షరటుడ, ఎల్లారెడ్డి: సదాశివనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మర్కల్ మాజీ సర్పంచ్ జూకంటి సంగారెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మర్కల్ గ్రామానికి ఆదివారం చేరుకున్నారు. సంగారెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పాడె మోసి, అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఎమ్మెల్యే ఉన్నారు. అనంతరం మదన్ మోహన్ మాట్లాడుతూ.. జూకంటి సంగారెడ్డి ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన నాయకుడన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మృతి పార్టీకి, గ్రామ ప్రజలకు తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ–ఏ సర్టిఫికెట్‌తో విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్

అక్షరటుడే, ఇందూరు: ఎన్‌సీసీ-ఏ సర్టిఫికెట్‌తో విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ లభిస్తుందని నిజామాబాద్ 12 తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ప్రియాజిత్ సూర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జీజీ కళాశాల మైదానంలో ఆదివారం ఏ సర్టిఫికెట్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీలో చేరితే క్రమశిక్షణ, ఐక్యత, దేశభక్తి జాతీయత తదితర భావాలతో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందని కమాండింగ్ ఆఫీసర్ అన్నారు. పరీక్షను నిజామాబాద్, భిక్కనూరు, బోధన్, ముధోల్‌లో నిర్వహించామన్నారు. మొత్తం 1,074 విద్యార్థులకు గాను..1,057 మంది హాజరయ్యారని తెలిపారు.

కార్యక్రమంలో సుబేదారి మేజర్ రాచపాల్ సింగ్, సునీల్ కుమార్, మహేందర్ శృంగేర్‌జిత్‌సింగ్, అనిల్ భగత్, హరిహిత్ సింగ్, షెల్కే మహదేవ్, ఎన్‌సీసీ ఆఫీసర్స్ లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, మధుబాబు, తారాచంద్, అనిల్ కుమార్, వీరేందర్ గౌడ్, ప్రమీల, నాగేశ్వరరావు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అంత్యక్రియలు

అక్షరటుడే, బోధన్ : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అంత్యక్రియలు ముగిశాయి. స్వగ్రామమైన మోస్రాలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు హాజరై నివాళులర్పించారు. సౌమ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అధికారిక లాంఛనాలతో సౌమ్య అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రకు ఎక్సైజ్ సిబ్బందితో పాటు గ్రామస్థులు భారీగా తరలివచ్చారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించిన విషయం తెలిసిందే. రూ. కోటి ఎక్స్‌గ్రేషియాతో పాటు ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఎక్సైజ్ పోలీసు లకు ఆయుధాలు సమకూర్చుతామని తెలిపారు.

ముప్కాల్‌లో ఘనంగా సంతు రవిదాస్ జన్మదిన వేడుకలు

అక్షరటుడే, ముప్కాల్: మండల కేంద్రంలో సంత్ రవిదాస్ మహరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోచి సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ రవిదాస్ మహరాజ్ ఉత్తరప్రదేశ్‌లోని కాశీ (వారణాసి) సమీపంలోని 'సీర్ గోవర్ధన్‌పూర్'లో జన్మించారన్నారు. చెప్పులు కుట్టే (చర్మకారుడు) వృత్తిని నిర్వహిస్తూ దానినే పవిత్రంగా భావించేవాడన్నారు. సామాజిక సమానత్వం కోసం ఆయన నిరంతరం పోరాటం చేశారని పేర్కొన్నారు. 'మనిషి పుట్టుకతో కాదు.. పనులతో గొప్పవాడవుతాడు' అని ఆయన బోధించారని గుర్తు చేశారు. రవిదాస్ రాసిన భక్తి కవితలు, శ్లోకాలు గురు గ్రంథ్ సాహిబ్‌లో చేర్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో మోచి సంఘం నాయకులు రాజేందర్, రాజశేఖర్, సాయిరాం, సాయిలు, పోశెట్టి, రాజేందర్, రవి, రాజన్న, గంగారాం, భుమేశ్వర్, సందీప్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్‌లో వైభవంగా భీమన్న ఆలయ ఉత్సవాలు

అక్షరటుడే, ఆర్మూర్: ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం భీమన్న ఆలయ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో దేవతామూర్తులను గ్రామస్థులు ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. యువకులు ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తులతో ర్యాలీలో పాల్గొన్నారు. భీమన్న దేవుడికి గంగాజలాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అగ్ని గుండాలు ఏర్పాటు చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ సోమవారం ప్రతాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రాజులు, సాయిలు, సుదర్శన్, భూమన్న, నరేందర్, ముత్తెన్న, కిరణ్, గంగాధర్, నరేష్, చిన్నయ్య, చిన్న మల్లయ్య, అజయ్, ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

రేపు సామాజిక తనిఖీ ప్రజావేదిక

అక్షరటుడే, బాన్సువాడ: బాన్సువాడ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు మండలంలో అమలైన ఉపాధి హామీ పథకం పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీల్లో భాగంగా ఈ ప్రజావేదికను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనుల నిర్వహణ, ఖర్చులు, లబ్ధిదారుల వివరాలపై సామాజిక తనిఖీబృందం సభ్యులు ప్రజలకు వివరించనున్నారని తెలిపారు.

బోధన్ మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. కాంగ్రెస్, ఎంఐఎంలు దండిగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తూ ముందుకెళ్తుండగా.. బీఆర్ఎస్ గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి చూపిస్తూ ఓట్ల కోసం ప్రయత్నాలు చేస్తోంది. దీంతో బోధన్‌లో బల్దియా ఎన్నికలు రసవత్తరంగా మరాయి.

– అక్షరటుడే, బోధన్

ఛైర్మన్ పీఠం కోసం

పోటాపోటీ

- బోధన్‌లో రసవత్తరంగా రాజకీయం
- కాంగ్రెస్, ఎంఐఎం మధ్య గట్టిపోటీ
- గెలిచేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు

బోధన్ మున్సిపాలిటీ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే 1956లో పట్టణంలో బల్దియా ఏర్పడింది. మొదటిసారిగా కాంగ్రెస్ అభ్యర్థి వెంకట్రావు ఛైర్మన్ అయ్యారు. మొదట 12 వార్డులుగా ఉన్న మున్సిపాలిటీ ప్రస్తుతం 38 వార్డులకు విస్తరించింది. జనాభా పెరగడంతో పట్టణం విస్తరించింది.

పట్టణంలో డ్రెయినేజీ సమస్య..

బోధన్ పట్టణంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నప్పటికీ మున్సిపల్ పరిధిలో ప్రధానంగా డ్రెయినేజీ సమస్య వేధిస్తోంది. శివారు కాలనీల్లో తాగునీటి సమస్య కూడా ఉంది. వీటిని పరిష్కరించుటకు ప్రధాన పార్టీలు ప్రయత్నిస్తున్నప్పటికీ పూర్తిస్థాయి సమస్య తీరడం లేదని పట్టణవాసులు పేర్కొంటున్నారు. బోధన్ పట్టణ నడిబొడ్డున రైల్వేగేట్ కూడా ప్రధాన సమస్యగా మారింది. నిత్యం పదుల సార్లు గేట్ పడుతుండడంతో విపరీతంగా ట్రాఫిక్‌జాం ఏర్పడుతోంది.

రైల్వేవంతెన కోసం వినతి..

రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ నిర్మిస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని కొన్నేళ్లుగా ప్రజలు అధికారులకు విజ్ఞప్తులు ఇస్తున్నారు. ఈ సమస్య మున్సిపాలిటీ పరిధిలోకి రానప్పటికీ.. పట్టణ ప్రజలే ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణం రోజురోజుకూ విస్తరిస్తున్నప్పటికీ మౌలిక వసతుల కల్పనలో పాలకవర్గం విఫలమవుతూనే ఉంది. ఇటీవల పట్టణ శివారు కాలనీలు సైతం మున్సిపాలిటీలో విలీనమయ్యాయి. దీంతో సమస్యలు సైతం పెరిగాయి. తమను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామని నాయకులు చెబుతున్నారు.

ప్రధాన పార్టీల మధ్యే పోటీ...

మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు సత్తా చాటేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఛైర్మన్‌గిరీని దక్కించుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఎలాగైనా పదవిని సొంతం చేసుకోవాలని చూస్తోంది. మరోపక్క ఎంఐఎం పార్టీ కూడా పావులు కదుపుతోంది. దీంట్లో భాగంగానే 38 వార్డలు నుంచి తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. బీఆర్ఎస్ పార్టీ సైతం బల్దియా ఛైర్మన్ పదవిని సొంతం చేసుకునేందుకు ప్రణాళికతో వెళ్తోంది. ఇక ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపుతారో చూడాల్సి ఉంది.

వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి

అక్షరటుడే, బోధన్ : బోధన్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి చూపిస్తామని 24వ వార్డు బీజేపీ అభ్యర్థి కండెల దుర్గాప్రసాద్ అన్నారు. ఆదివారం వార్డులోని పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రధాన మంత్రి జనధన్ యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, పీఎం ఆవాస్ యోజన, బేటీ బచావో బేటీ పడావో, ముద్రా యోజన, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ఇలా అనేక పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తోందన్నారు. పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ సందర్భంగా 24వ వార్డులో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఓటు వేసి గెలపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధర్మపురి, ఏబీవీపీ నాయకుడు లక్ష్మణ్ జోహన్ తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో జనసేన జోరు.. అభ్యర్థులకు బీఫాంల అందజేత

అక్షరటుడే, భీమ్‌గల్: మున్సిపల్ ఎన్నికల సమరంలో జనసేన పార్టీ దూకుడును ప్రదర్శిస్తోంది. భీమ్‌గల్ మున్సిపాలిటీలో జనసేన అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా పార్టీ అభ్యర్థులను ఖరారు చేస్తూ, ఆదివారం వారికి బీఫాంలను నాయకులు అందజేశారు. బాల్కొండ నియోజకవర్గ సమన్వయకర్త శివసారి ఫణీంద్ర, భీమ్‌గల్ మున్సిపల్ కోఆర్డినేటర్ డా. శ్రీకాంత్ రామావత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. 1వ వార్డునుంచి విశ్వనాథం సుమలత, 4వ వార్డు నుంచి బచల్వార్ మాధవి, 5వ వార్డు బరిలో ఆకుల సబితకు బీఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త శివసారి ఫణీంద్ర మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నమ్మి ప్రజలకు సేవ చేయడానికి ముందుకొచ్చిన అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గణేష్ తేజ, నాయకులు అర్జున్, దిలీప్, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ సిబ్బందిపై దాడి హేయనీయం..

అక్షరటుడే, భీమ్‌గల్: విధి నిర్వహణలో ఉన్న జీపీవో, రెవెన్యూ సిబ్బందిపై దాడి చేయడం హేయనీయమని జీపీవో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం పృథ్వీరాజ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. గూడూరులోని ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారన్న సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జీపీవో షేక్ అబ్బాస్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లారని చెప్పారు. భూమిని స్వాధీనం చేసుకునే క్రమంలో కబ్జాదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ సిబ్బందిపై విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుతున్న అధికారులకు రక్షణ లేకుండా పోయిందని పృథ్వీరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే.. చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని, వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బ తీసే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

భీమ్‌గల్ తొమ్మిదో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

భీమ్‌గల్, అక్షరటుడే : భీమ్‌గల్ పట్టణంలో తొమ్మిదో వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మల్లెల రాజశ్రీ లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం వార్డు పరిధిలోని శివగల్లీతో పాటు పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మల్లెల లక్ష్మణ్ మాట్లాడుతూ.. గతంలో మున్సిపల్ ఛైర్మన్‌గా రెండేళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించిన సమయంలో వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. యువతకు ఉపాధి మార్గాలు, మహిళా సంఘాల బలోపేతం కోసం నిరంతరం శ్రమించానన్నారు. శివ గల్లీ యువకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిజామాబాద్ నగరంలో..

రోడ్డుపై బైఠాయించిన వేముల ప్రశాంత్‌రెడ్డి, బిగాల గణేశ్‌గుప్తా

భీమ్‌గల్‌లో బీఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ..

కేసీఆర్‌కు నోటీసులపై బీఆర్ఎస్ ఆగ్రహం

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం రోడ్లపైకి వచ్చి రాస్తారాకోలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. పలు ప్రాంతాల్లో పోలీసులు కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. – అక్షరటుడే, నెట్‌వర్క్

బాన్సువాడలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి ఆధ్వర్యంలో..

గాంధారిలో..

లింగంపేటలో..

కోటగిరిలో..

మెండోరాలో..

ఎల్లారెడ్డిలో..

ముప్కాల్ మండల కేంద్రంలో..

హౌసింగ్ బోర్డు పార్క్‌లో 'స్వచ్ఛభారత్'

అక్షరటుడే, ఆర్మూర్: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్క్, జిమ్ ఆవరణలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో పార్క్, జిమ్ ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో కౌన్సిలర్లుగా పోటీచేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ.. 40 వారాలుగా ఈ స్వచ్ఛ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలో పార్క్‌లో చెత్తను తొలగించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మోత్కూరి లింగాగౌడ్, పూజా నరేందర్, యామాద్రి భాస్కర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, వేద జీడీ రాజ్‌కుమార్, జంగిడి భోజన్న, సాయి కిరణ్, మహేష్ అగర్వాల్, రాజయ్య, నరేందర్, నూకల ఆదిత్య, కృషివర్ధన్, వేణు, సుమన్, రాహుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.